ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి

మంగపేట, జూన్ 4 : గోదావరి పరీవాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన ఇసుక క్వారీలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మన్య సీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పట్టా భూముల్లో ఇసుక మేటల పేరుతో అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నదిలోని ఇసుక సంపదను మాఫియా దోచుకోవడం అన్యాయమన్నారు. ఈ వ్యవహారంలో టీఎస్ఎండీసీ పీవో భారీ ఎత్తున లంచాలు తీసుకుంటే కేవలం బదిలీ చేశారే తప్ప ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతంలో జరుగుతున్న అవకతవకలపై తగిన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు.

అనారోగ్యంతో పాత్రికేయుడి మృతి

కుమార్ (ఫైల్)

గణపురం, జూన్ 4 : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మరుపట్ల కుమార్ (51) కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రత్నం రవి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

గణపురం, జూన్ 4 : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని నగరంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన గోదా ప్రశాంత్ 15 రోజుల క్రితం రూ. 50 వేలతో ఆవు కొనుగోలు చేశాడు. రోజులాగే మేత కోసం వెళ్లిన ఆవు మోరంచ శివారు బ్రిడ్జి వద్ద విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

హెల్త్ క్యాంపులో పాల్గొన్న వైద్య బృందం, నిర్వాహకులు

బుచ్చంపేటలో మెగా హెల్త్ క్యాంపు

మంగపేట, జూన్ 4 : మండలంలోని బుచ్చంపేటలో మంగళవారం సొసైటీ ఫర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జనరల్ బాప్టిస్ట్ మినిస్ట్రీ తరపున మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 350 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే పోశమ్మగూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు క్రీస్తుదాసు, పాస్టర్లు దాసు, తిమోతి, దేవరాజ్, భాస్కర్, జానేశ్, కృపానిధి, బర్నబాస్, ప్రేమానందం, గ్రామ పెద్దలు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల సమ్మయ్య, వెంకటమల్లు, నాగయ్య, శోభన్ బాబు, సురేందర్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న రాళ్లవాగు బ్రిడ్జి

గత ఏడాది రాళ్లవాగు బ్రిడ్జి వద్ద ఏర్పడిన బుంగ (ఫైల్)

రాకపోకలకు మళ్లీ ఇబ్బందులే..

- గత వానకాలంలో శిథిలమైన రాళ్లవాగు బ్రిడ్జి
- టెండర్లు పూర్తయినా ప్రారంభం కాని పనులు
- కొద్ది రోజుల్లో కురవనున్న వానలు
- 10 గ్రామాలకు నిలిచిపోనున్న రవాణా
- అధికారుల నిర్లక్ష్యంతో తప్పని తిప్పలు

2023లో రాళ్లవాగు వద్ద ఏర్పడిన బుంగను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి (ఫైల్)

ములుగు, జూన్ 4 (నమస్తే తెలంగాణ): అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ వానకాలంలో ప్రజలకు రాకపోకలకు తిప్పలు తప్పేలా లేవు. ఎండాకాలంలో రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని అధికారులు గాలికి వదిలేశారు. గత వానకాలంలో వరద ఉధృతికి దెబ్బతికి శిథిలమైన రాళ్లవాగు బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాదకరంగా ఉంది. కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుంది. జిల్లా కేంద్రం నుంచి బండారుపల్లి మీదుగా బుద్దారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లే మార్గంలో ఉన్న ఈ వాగు బ్రిడ్జి రామప్ప సరస్సులో వరద ఉధృతికి దెబ్బతిన్నది. గత వానకాలంలో జూలైలో కురిసిన భారీ వర్షాలకు రాళ్లవాగు బ్రిడ్జి వద్ద బుంగ ఏర్పడి రెండు నెలల పాటు రాకపోకలు నిలిచాయి. ఈ బ్రిడ్జి మీదుగా ములుగు, వెంకటాపూర్ మండలాల్లో 10 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. నిరుడు కురిసిన వర్షాల కారణంగా సదరు గ్రామాల ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా బ్రిడ్జిని మూసేయడంతో రెండు నెలలపాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో సింగరికుంటపల్లి, పాపయ్యపల్లి, నర్సాపూర్, తిమ్మాపూర్, రాజేశ్వర్‌రావుపల్లి, బుద్దారం, గణపురం వైపు వెళ్లాల్సిన వాహనదారులు ములుగు నుంచి వెంకటాపూర్ మండల కేంద్రం మీదుగా పాలంపేట నుంచి దూర ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో పాలంపేట సమీపంలోని వాగునీటి ప్రవాహం ఎక్కువ కావడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. ప్రస్తుతం రాళ్లవాగు బ్రిడ్జిని తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు కొనసాగిస్తుండగా భారీ వాహనాలతో బ్రిడ్జి గతంలో కంటే మరింత ప్రమాదకరంగా తయారైంది.

టెండర్లు పూర్తయినా..

2023 జూలైలో కురిసిన భారీ వర్షాలకు రాళ్లవాగు బ్రిడ్జి వద్ద బుంగ ఏర్పడి ప్రమాదంగా మారగా అప్పటి ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులను కేటాయించింది. రోడ్లు, భవనాలశాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలువగా ఓ కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నాడు. ఈ క్రమంలో ఎన్నికల హడావిడి మొదలుకాగా పనులను ప్రారంభించకుండా కాలయాపన చేశాడు. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్ రాళ్లవాగు బ్రిడ్జి వద్ద ఎలాంటి నిర్మాణం చేపట్టలేదు. ఇటీవల బ్రిడ్జి పక్కనుంచి వాహనాలను పంపేందుకు మట్టితో అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టాడు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గత ఏడాది వానకాలంలో ఎదురైన కష్టాలే ఈ వానకాలంలో ఎదురు కానున్నాయి. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ అధికారులను వివరణ కోరగా కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం చేయగా ఇప్పటికే రెండు సార్లు నోటీసులు జారీ చేశామని, ఎన్నికల కోడ్ తర్వాత కలెక్టర్‌తో చర్చించి టెండర్లను రద్దు చేసి అంచనాలు పెంచి మళ్లీ టెండర్ పిలుస్తామని తెలిపారు.

28న డాక్ అదాలత్

కృష్ణకాలనీ, జూన్ 4 : తపాలా శాఖకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ నెల 28న 46వ డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డివిజనల్ పోస్ట్ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను హైదరాబాద్ పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ (స్టాఫ్ అండ్ విజిలెన్స్)కు పోస్టు ద్వారా ఈ నెల 14 వరకు పంపించాలన్నారు. పోస్టల్ కవర్‌పై 46వ డాక్ అదాలత్ అని తప్పనిసరిగా రాయాలన్నారు.

ఫీజులను నియంత్రించాలి

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుమన్ యాదవ్

ములుగురూరల్, జూన్ 4 : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, వాటిని నియంత్రించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెడుదుల సుమన్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా అడ్మిషన్ ఫీజులు, బస్సు ఫీజులు, యూనిఫామ్, పుస్తకాల ఫీజులు అని వివిధ రకాల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేదిస్తున్నారని అన్నారు. అధికారులు సైతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని దోపిడీని అరికట్టాలని కోరారు.

ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవర్ మృతి


రియాజ్ (ఫైల్)

తాడ్వాయి, జూన్ 4 : మండలంలోని కాటాపురానికి చెందిన ఎస్‌కే రియాజ్ (49) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందాడు. పది హేనేళ్లుగా వరంగల్-2 డిపోలో ఆర్టీసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న రియాజ్ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. రాత్రి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.

మండలంలో 144 సెక్షన్

గోవిందరావుపేట, జూన్ 4 : మహబూబాబాద్ లోక్‌సభ కౌంటింగ్ ఎన్నికల సందర్భంగా మండలంలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు 4వ తేదీ ఉదయం 6గంటల నుంచి నేడు ఉదయం 6గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. రహదారిపై నలుగురి కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ నిర్వాహకులు

ప్రైవేట్ ల్యాబ్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

వాజేడు, జూన్ 4 : ప్రైవేట్ ల్యాబ్ అసోసియేషన్ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమిడి ఓంకార్, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ల నర్సింహారావు, వాజేడు, వెంకటాపురం మండలాల ఇన్‌చార్జిలుగా తలండి రమేశ్, చిట్యాల సాగర్‌ను ఎన్నుకోనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

మండల ప్రత్యేకాధికారిగా వసంతరావు

ఏటూరునాగారం, జూన్ 4 : ఏటూరునాగారం మండల ప్రత్యేకాధికారిగా ఐటీడీఏ ఏపీవో వసంతరావును నియమిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఏటూరునాగారం మండల ప్రత్యేకాధికారిగా పనిచేస్తున్న జడ్పీ సీఈవో రమాదేవి ఉద్యోగ విరమణ పొందడంతో ఆ స్థానంలో వసంతరావును నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలను స్వీకరించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక లారీ

రెండు ఇసుక లారీల సీజ్

మంగపేట, జూన్ 4 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాంబయ్యగూడెం నుంచి మంగపేట మీదుగా అధిక లోడుతో ఇసుక తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించిన ఇసుక లోడుతో లారీలను నడిపితే చట్టపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

కౌంటింగ్ పరిశీలన

కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

ములుగురూరల్, జూన్ 4 : మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ఎన్నికల కౌంటింగ్ మంగళవారం మహబూబాబాద్ లోని సోషల్ వెల్ఫేర్ హైస్కూల్‌లో జరుగగా ములుగు జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో కలిసి పరిశీలించారు. ములుగు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా అధికారుల ఆధ్వర్యంలో చేపట్టగా కలెక్టర్ ఎప్పటికప్పుడు కౌంటింగ్‌ను పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజ, ములుగు జిల్లాకు చెందిన తహసీల్దార్, ఎన్నికల సిబ్బంది సైతం మహబూబాబాద్‌లో జరిగిన కౌంటింగ్‌లో విధులు నిర్వర్తించారు.

11న జడ్పీ సర్వసభ్య సమావేశం

కృష్ణకాలనీ, జూన్ 4 : జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి సీఈవక్క నరేశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లాలోని సభ్యులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

కేసుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలి

- కక్షిదారులకు అవగాహన కల్పించాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ
- ఎస్పీ, పోలీస్ అధికారులతో సమావేశం

ఎస్పీతో మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ

ములుగురూరల్, జూన్ 4 : జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు సహకారం అందించాలని న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ అన్నారు. మంగళవారం ఎస్పీ శబరీశ్, ఇతర పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 8న నిర్వహించే లోక్ అదాలత్‌లో రాజీపడదగే కేసుల్లో కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి కేసులను పరిష్కరించుకునేలా పోలీసులు సహాయ పడాలని అన్నారు. లోక్ అదాలత్ పట్ల న్యాయ సలహాలు, సూచనలను పొం దేందుకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించేలా పోలీసులు కక్షిదారులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్యలాల్, జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్‌రెడ్డి, డీఎస్పీ రాములు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌కు మూడు బెంచీల ఏర్పాటు

జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి మూడు బెంచీలను ఏర్పాటు చేస్తున్నట్లు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టీ కన్నయ్యలాల్ చెప్పారు. 332 కేసుల్లో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నంబర్లు

కృష్ణకాలనీ/ములుగు రూరల్, జూన్ 4 : భూపాలపల్లి, ములుగు డివిజన్ల పరిధిలోని పలు మండలాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్లు కేటాయించినట్లు డీఈలు నాగరాజు, నాగేశ్వర్‌రావు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. సరఫరాలో ఏమైనా సమస్యలుంటే ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని వారు సూచించారు.

సెక్షన్	ఫ్యూజ్ ఆఫ్ కాల్	ఏఈ
భూపాలపల్లి టౌన్	9491075022	9440811322
భూపాలపల్లి రూరల్	7901097177	7901092684
గణపురం	8985185182	9440814858
రేగొండ	9491075027	9440814863
చిట్యాల	9491075023	9440814865
మొగుళ్లపల్లి	7382633920	9440814864
రామకృష్ణాపూర్	8331011371	9440908200
కాటారం	9491075225	9440811495
కొయ్యూర్	9491075227	9440811493
మహదేవపూర్	9491075229	9440811496
మహాముత్తారం	8333923821	7901678238
పలిమెల	7013883270	7901678237
ములుగు	9491075040	9440814942
వెంకటాపూర్	8333819240	9440814859
మల్లంపల్లి	9491075039	8333923909
పస్రా	9491075033	9440814857
తాడ్వాయి	9491075034	8466992399
ఏటూరునాగారం	9491075030	9440814867
కన్నాయిగూడెం	9491075036	7901678232
కమలాపూర్	8333819234	9440814941
వాజేడు	8121994365	7794866546
వెంకటాపురం(నూగూరు)	9491075322	7032465944

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

లారీల అతివేగం

మంగపేట, గోవిందరావుపేట మండలాల్లో గేదెలు మృతి

మంగపేట/ గోవిందరావుపేట, జూన్ 4 : ఇసుక లారీల వేగానికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. రోడ్లపై ఏమైనా ఉన్నాయా అనేది పట్టించుకోకుండా డ్రైవర్లు వాహనాలను నడుపుతున్నారు. మంగపేట మండలం తిమ్మంపేట క్రాస్ రోడ్డు-మల్లూరు మధ్య ప్రధాన రహదారిపై మంగళవారం ఇసుక లారీ ఢీకొని ఓ పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందగా, మరో రెండు తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన ఒకటి, పంట పొలాల్లో ఒకటి పడిపోయాయి. తీవ్రంగా గాయపడి లేవలేని స్థితిలో ఉండగా మల్లూరుకు చెందిన రైతులు ఎర్రంగారి హన్మంతరావు, కొమ్మ మహేశ్ ట్రాక్టర్ ద్వారా డ్రమ్ముల్లో నీళ్లు, గడ్డి తీసుకెళ్లి వాటికి పెట్టారు. అయినప్పటికీ సాయంత్రానికి వాటిలో ఒకటి మృతి చెందింది. మరోకటి గాయాల తీవ్రతకు లేవలేకుండా అలాగే పడి ఉంది. అలాగే గోవిందరావుపేట మండలంలో మూడు రోజుల నుంచి ఉదయం జరిగిన ప్రమాదాల్లో నాలుగు గేదెలు మృతిచెందాయి. తాజాగా చల్వాయిలో రెండు గేదెలను ఇసుక లారీ ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాయి. వరుసగా జరుగుతున్న సంఘటనలతో పశువుల రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఇసుక లారీల వేగాన్ని నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలను వీక్షిస్తున్న భూపాలపల్లి పట్టణవాసులు

ఫలితాల వీక్షణకు ఎల్ ఈడీ స్క్రీన్

కలెక్టర్ ఆదేశాలతో అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు

కృష్ణకాలనీ, జూన్ 4 : పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను వీక్షించేందుకు భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు జిల్లా సమాచార ఫొరసంబంధాల శాఖ అధికారులు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఫలితాల సరళిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీఆర్‌వో శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణికులు, చిరు వ్యాపారులు, ఆటో కార్మికులు, వాహనదారుల కోసం ఎల్ఈడీ స్క్రీన్‌తో పాటు టెంట్లు, కుర్చీలు, మంచినీరు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచామన్నారు. ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

మంగపేట, జూన్ 4 : మండలంలోని బోరునర్సాపురం శివారు ఉప్పలనర్సయ్య చెరువు సమీప ప్రధాన రహదారిపై బైక్ అదుపు తప్పి నీలాద్రిపేట శివారు గొత్తికోయ గూడేనికి చెందిన మాడవి రమేశ్ తల, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సహకారంతో క్షతగాత్రుడిని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో రమేశ్‌కు వాంతులు కావడంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు ములుగు ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేశ్

మల్హార్, జూన్ 4 : ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాడిచర్లకు చెందిన మండలాధ్యక్షుడు కేసారపు నరేశ్ నియమితులయ్యారు. సోమవారం హనుమకొండలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ ఈ నియామ కం చేపట్టారు. ఈ సందర్భంగా తనను నియమించిన సహకరించిన మందకృష్ణ మాదిగ, గోవింద్‌కు నరేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

తాడ్వాయి, జూన్ 4 : వనదేవతల దర్శనానికి వస్తున్న వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన సంఘటనలో శబరీష్ (8) అనే బాలుడు మృతిచెందాడు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున మండలకేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన అమర్, శ్యామల దంపతులు బంధువులతో కలిసి నాలుగు కార్లలో రెండు రోజుల క్రితం దైవదర్శనాలకు బయలుదేరారు. మొదట భద్రాచలంలో దర్శనం చేసుకని సోమవారం రాత్రి సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు బయలుదేరారు. రాత్రి రెండు గంటల సమయంలో కారు డ్రైవింగ్ చేస్తున్న అమర్ నిద్రమత్తులో రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టాడు. ప్రమాదంలో ముందు సీట్లో శ్యామల కుమారుడు తన మామయ్య ఒడిలో కూర్చున్న శబరీష్ తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను 108 వాహనంలో దవాఖానకు తరలించారు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

కాటారం, జూన్ 4 : కడుపునొప్పి భరించలేక మండలంలోని శంకరపల్లి గ్రామానికి చెందిన మడిపెల్లి లక్ష్మి (50) ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండేళ్ల నుంచి లక్ష్మి కడుపునొప్పితో బాధపడుతూ గ్రామంలోని ఆర్ఎంపీ వద్ద చూపించగా పెద్దాస్పత్రికి తీసుకెళ్లాలని సూచించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె భర్త నర్సయ్య ఉన్నత వైద్యం చేయించలేకపోయాడు. ఈ నేపథ్యంలో సోమవారం లక్ష్మికి మళ్లీ కడుపునొప్పి రావడంతో ఇంట్లోని పురుగుల మందు తాగింది. నోట్లో నుంచి నురగలు రావడాన్ని చూసిన కూతురు వెంటనే తండ్రికి చెప్పడంతో హుటాహుటిన మహదేవపూర్ ఆస్పత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా, లక్ష్మికి ముగ్గురు కొడుకులు, కుమార్తె ఉన్నారు.

మల్లారంలో ఈదురుగాలులకు చెట్టు పడి విరిగిన విద్యుత్ స్తంభం

ఈదురు గాలుల బీభత్సం

విరిగిన చెట్లు.. కూలిన స్తంభాలు

మల్హార్, జూన్ 4 : మండలంలోని మల్లారం, చిన్నతూండ్లతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. బలమైన గాలులకు తాడిచర్ల, మల్లారం ప్రధాన రహదారిపై చెట్లు పడిపోయాయి. మల్లారం రోడ్డుపై స్తంభాలు పడటంతో విద్యుత్ సరఫరాతో పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మల్లారం గ్రామానికి చెందిన సృజన్, చిన్నతూండ్లకు చెందిన నక్క లక్ష్మయ్య ఇంటి రేకులు ఎగిరిపోయాయి. తాడిచర్ల కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం, తూకం వేసిన బస్తాలు తడిసిపోయాయి. ఇంటి పైకప్పు లేచిపోయి నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కృష్ణకాలనీ, జూన్ 4 : జంగేడు టౌన్ 11 కేవీ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ని